క్లుప్తంగా

తమ్ముడిపై దాడి: కేసు నమోదు

ఉప్పునుంతల: మండలంలోని వెల్టూరుకు చెందిన గున్నమోని శ్రీశైలంపై అతని అన్నలు గున్నమోని ఐదమయ్య, చంద్రమౌళితోపాటు వదినలు మంజుల, జంగమ్మ సోమవారం దాడిచేశారు. ఈ మేరకు బాధితుడు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్‌ఐ అంజయ్య తెలిపారు.

రేపు పాత బియ్యం వేలం

తెలకపల్లి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మిగిలిన పాత బియ్యాన్ని గురువారం వేలం వేస్తున్నట్లు ఎంఈఓ చంద్రుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఎమ్మార్సీ భవనంలో అధికారులను సంప్రదించాలని కోరారు. సాయంత్రం 4 గంటలకు వేలంపాట ప్రారంభమవుతుందని వివరించారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని ఎమ్మార్సీ వద్ద ప్రభుత్వ పాఠశాలలో మిగిలిన బియ్యాన్ని ఈ నెల 2వ తేదీ వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ చంద్రుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

పెసర విత్తనాలు సిద్ధం

తాడూరు: జిల్లాలోని పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో పెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి సాయిరమేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డబ్ల్యూజీజీ 42 రకం కిలో విత్తనాలు రూ.115 విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా ఈ నెల 4వ తేదీ కేవీకే విశ్వవిజ్ఞాన కేంద్రం పాలెంలో నిర్వహించే కిసాన్‌మేళా వ్యవసాయ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని గ్రామాల రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఏఓ కోరా రు. వ్యవసాయానికి సంబంధించిన అంశాలపై నమూనాల ప్రదర్శన, ఆధునిక వ్యవసాయ యంత్రాల ప్రదర్శన ఉంటుందని వివరించారు.

ప్రజాశ్రేయస్సు కోసమే రాజశ్యామలయాగం



బిజినేపల్లి: ప్రజాశ్రేయస్సు కోసమే రాజశ్యామలయాగం నిర్వహిస్తునట్లు బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ దిలీపాచారి అన్నారు. మంగళవారం మండలంలోని ఖానాపూర్‌లో రాజశ్యామల యాగంతో పాటు శత చండీయాగాలను నిర్వహించారు. భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు.

ప్రజాభేరికి తరలిన నాయకులు



సాక్షి, నెట్‌వర్క్: కొల్లాపూర్‌లో నిర్వహించిన పాలమూరు ప్రజాభేరి సభకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు తరిలారు. కొల్లాపూర్, కోడేరు, లింగాల, పెంట్లవెల్లి మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల నుంచి ప్రైవేటు బస్సులు, డీసీఎంలలో బయలుదేరారు. కార్యక్రమంలో ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, శంకర్‌నాయక్, కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ కరీం, జగదీశ్వర్‌రావు, పెంట్లవెల్లి మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్ తదితరులు ఉన్నారు.

షర్మిలను కలిసిన నాయకుడు చంద్రశేఖర్

కల్వకుర్తిరూరల్: వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను ఆ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ మంగళవారం హైదరాబాద్‌లో కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కేటాయించాలని విన్నవించారు. దీనికి అధ్యక్షురాలు సానుకూలంగా స్పందించారని చంద్రశేఖర్ విలేకరులకు తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేను ఆశీర్వదించాలి

పెంట్లవెల్లి: అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేను ఆశీర్వదించాలని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్‌రెడ్డి సతీమణి విజయమ్మ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విజయమ్మ హాజరై మాట్లాడారు. ఐదేళ్లలో నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత ఎమ్మెల్యే బీరంకే దక్కిందని కొనియాడారు. మతీన్, రాజేష్, సురేందర్‌గౌడ్, వెంకటేశ్వర్లు, ఖాజా, విజయ్, శేషు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

కొల్లాపూర్: కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత గుండ్రెడ్డి రాంభూపాల్ రెడ్డి, వీపనగండ్ల మాజీ జెడ్పీటీసీ లోకారెడ్డిలు మంగళవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిల సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.

పెంట్లవెల్లి: పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట గ్రామానికి చెందిన వైఎస్‌ఆర్‌సీపీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూన్‌రెడ్డిరాంభూపాల్ రెడ్డి, వీపనగండ్ల మాజీ జెడ్పీటీసీ లోకారెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీలు



తాడూరులో



మన్ననూరులో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

తాడూరు: ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్‌పాయింట్ వద్ద వాహనాలను ముమ్మరంగా అధికారులు తనిఖీ చేస్తున్నారు. నాలుగు రోజుల నుంచి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని అధికారి శ్రీనివాసులు తెలిపారు. మూడు టీంల సభ్యులు నిరంతరం తనిఖీలు చేపడతారని పేర్కొన్నారు. వాహనాల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నామన్నారు.

మన్ననూర్: శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారి మన్ననూర్ అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద అధికారులు సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని అమ్రాబాద్ ఎస్‌ఐ వీరబాబు తెలిపారు. ఎన్నికల నియమావళిని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో ఆరు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వాహనాలు ఈ రహదారి గుండా రాకపోకలు కొనసాగిస్తారని దీంతో చెక్‌పోస్టు ఏర్పాటు చేసి తనిఖీ నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

ఇందిరాగాంధీకి ఘన నివాళి



అచ్చంపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు

అచ్చంపేట రూరల్: పట్టణంలో భారతరత్న ఇందిరాగాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వంశీకృష్ణ మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కోసం ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో అమ్రాబాద్ జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ అనురాధ, గోపాల్‌రెడ్డి, రాజేందర్, శరణ్‌గౌడ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మన్ననూర్: స్థానిక అంబేడ్కర్ కూడలిలో ఎస్‌యూఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు యశ్వంత్, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, రహీం, శ్రీనివాసులు, బాలయ్య, సుజాత, శివాజీ, లక్ష్మణ్, రమణ, మధు, రాజు, అంజి తదితరులు పాల్గొన్నారు.

లింగాల: మండల కేంద్రంలోని ఏకలవ్య కూడలిలో ఇందిర గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ వర్కింగ్ మండల ప్రెసిడెంట్ లక్ష్మణ్‌నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళా విభాగం మండల అధ్యక్షురాలు ఇందిరమ్మ, పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, ముక్తార్, అశోక్, వెంకటయ్యగౌడ్, పండరీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని శ్రీవాణి విద్యానిలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి ఇందిరాగాంధీ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు రంగినేని జగదీశ్వరుడు పూలమాల వేసి నివాళులర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాముయాదవ్, నాయకులు ఉన్నారు.

బీఎస్పీ అభ్యర్థి ప్రచారం



తెలకపల్లి: మండలంలోని జమిస్తాపూర్‌లో మంగళవారం బీఎస్పీ అభ్యర్థి కొత్తపల్లి కుమార్ ఇంటింటి ప్రచారం చేశారు. ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. రెడ్డపాకుల శివశంకర్, పృథ్వీరాజు, కల్యాణ్, హర్ష, మొగులాల్, బాలనాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: బీఎస్పీతోనే బహుజనుల రాజ్యాధికారం సాధ్యమని ఆపార్టీ కల్వకుర్తి నియోజకవర్గ అభ్యర్థి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టికెట్ కేటాయించిన ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

రైతు వ్యతిరేక పార్టీలకు మద్దతు ఇవ్వొద్దు



జెండాను ఎగురవేస్తున్న శివశంకర్

నాగర్‌కర్నూల్‌రూరల్: వచ్చే ఎన్నికల్లో రైతు వ్యతిరేక పార్టీలకు మద్దతు ఇవ్వొద్దని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ అన్నారు. మంగళవారం స్థానిక లక్ష్మణాచారి భవనం ఎదుట నిర్వహించిన ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కులను సాధనలో ఏఐటీయూసీ ముందుండి పోరాటం చేసిందని గుర్తుచేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు రైత వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటస్వామి, బండి లక్ష్మీపతి, చిన్నపాగ శ్రీనివాసులు, నాయకులు వాడాల బాలపీరు, బండి శ్రీను, మధుయాస్కి తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో డీఎస్పీ అభ్యర్థి ..



నాగర్‌కర్నూల్‌రూరల్: ధర్మసమాజ్ పార్టీ నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి డి అరవిందాచారి మంగళవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తా నుంచి పట్టణంలోని పలు వ్యాపార సముదాయాలలో ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో శేఖర్, మల్లేష్, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

పాన్‌గల్: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతను పాటిస్తే రోగాలకు దూరంగా ఉండొచ్చని డా.హరీష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. ఆరోగ్యం, పౌష్టికాహారంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాశంశెట్టి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

బిజినేపల్లి: తిమ్మాజీపేట, బిజినేపల్లి మండలాలలోని ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు నాగర్‌కర్నూల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో తిమ్మాజీపేట మండల బీజేపీ మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ ఉన్నారు. శాయిన్‌పల్లిలో కార్యకర్తలు కాంగ్రెస్ గూటికి చేరారు.

కొల్లాపూర్: పట్టణ మార్కెట్ చైర్మన్ కిషన్‌నాయక్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మహిముదాబేగం బీఆర్‌ఎస్‌ను వీడి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కొల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే విధంగా చంద్రబండతండా సర్పంచ్ రాంలాల్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం



తోటపల్లిలో మాట్లాడుతున్న విజయ్‌గౌడ్

తెలకపల్లి: మండలంలోని గౌరారం, కమ్మరెడ్డిపల్లి గ్రామాలలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మద్దతుగా మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కమ్మరెడ్డిపల్లిలో రాష్ట్ర నాయకుడు బైకాని శ్రీనివాస్‌యాదవ్ ఇంటింటికి సంక్షేమ పథకాలను వివరించారు. గ్రంథాలయ చైర్మన్ హనుమంతురావు, పెద్దపల్లి బంగారయ్య, గౌరారంలో సర్పంచ్ జమ్ములు, ఉపసర్పంచ్ రాంరెడ్డి, కువలేశ్వర్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, మైమూద్, ఏకాశి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మన్ననూర్: అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్‌కు మద్దతుగా గ్రామంలోని పలు కాలనీల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు బాలస్వామి, రమణ, సతీష్, పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: కల్వకుర్తి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్‌కు మద్దతుగా మండలంలోని జీడిపల్లి, వెంకటాపూర్ తండా, ఎల్లికట్ట, తోటపల్లి గ్రామాలలో మండల సమన్వయ సమితి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేశారు. మండల అధ్యక్షుడు విజయ్‌గౌడ్, వైస్ ఎంపీపీ గోవర్ధన్, శ్రీనివాస్ యాదవ్, రుక్కయ్య యాదవ్, పెద్దయ్య యాదవ్, శ్రీధర్, కృష్ణయ్య,మల్లేష్, భీమయ్య తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ పనుల పరిశీలన



లింగాల: మండల కేంద్రంలోని పాత పీహెచ్‌సీలో నిర్వహిస్తున్న మరమ్మతు పనులను మంగళవారం జెడ్పీ సీఈఓ ఉష, ఎంపీడీఓ గీతాంజలి పరిశీలించారు. ప్రస్తుతం సీహెచ్‌సీ ద్వారా రోగులకు వైద్య సేవలు అందుబాటులో ఉండగా పాత పీహెచ్‌సీని వాడుకలో తీసుకొచ్చేందుకు మరమ్మతు పనులను చేయిస్తున్నట్లు సీఈఓ తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి శివశంకర్ పాల్గొన్నారు.

ఆడపిల్లల రక్షణ అందరి బాధ్యత



అచ్చంపేటలో పోస్టర్లు విడుదల చేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

అచ్చంపేట రూరల్: ఆడపిల్లల రక్షణ అందరి బాధ్యత అని ఐసీడీఎస్ సీడీపీఓ దమయంతి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో బేటీబచావో బేటీపడావో కార్యక్రమంలో భాగంగా అమ్రాబాద్ మండలం మన్ననూర్ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ సిబ్బందికి బాలికల హక్కులపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను అరికట్టాలని కోరారు. బాలికల చదువు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ కమల, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తరాంనగర్‌ను దత్తత తీసుకుంటా



ఉప్పునుంతల: మండలంలోని కొత్తరాంనగర్ గ్రామాన్ని దత్తత తీసుకుంటానని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రకటించారు. మంగళవారం గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల కేంద్రం నుంచి కొత్తరాంనగర్ రోడ్డుకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మద్దతుగా ర్యాలీ

కల్వకుర్తి: బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు మద్దతుగా మంగళవారం బీఆర్‌ఎస్ ముస్లిం మైనారిటీ విభాగం, ఎంఐఎం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం నుంచి పట్టణ పురవీధుల గుండా బైక్‌ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహెద్, ఎంఐఎం అధ్యక్షులు సత్తార్, ముస్లి మైనార్టీ నాయకులు ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి



అచ్చంపేటలో ప్రచారం చేస్తున్న నర్సింహగౌడ్

అచ్చంపేట రూరల్: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతిపక్ష పార్టీల నాయకులు అవాస్తవాలు, అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డులలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తనకు రాజకీయ జన్మనిచ్చిన బీఆర్‌ఎస్ పార్టీని, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజును వెంటే ఉంటానన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రజలకు బలవంతంగా కండువాలు కప్పుతున్నారని ఆరోపించారు. అచ్చంపేటలో గులాబీ జెండా ఎగుర వేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు తిర్పతయ్య, పర్వతాలు, రాజు, రమాకాంత్, ఖలీల్, బాల్‌రాజు, శివ, మాదవాచారి, లింగం, విష్ణు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం



నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

లింగాల: మండలంలోని అంబట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు. అచ్చంపేట క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపన్యాస, వ్యాస రచన, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించారు. అంబట్‌పల్లికి చెందిన దాత అతినారపు తిరుపతయ్య విజేతలకు బహుమతులను సమకూర్చారు. అదేవిధంగా హెచ్‌ఎం కోసం కుర్చీని కొనుగోలు చేసి అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం తాహెర్ పాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



బాధితుడికి ఆర్థికసాయం అందజేస్తున్న ఆర్‌కే సంస్థ అధ్యక్షుడు రామకృష్ణ

వెల్దండ: మండల కేంద్రానికి చెందిన మంగళిగిరి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతిరాలి భర్త కృష్ణయ్యకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

కోడేరు: మండలంలోని రాజాపూర్ గ్రామానికి చెందిన నాగమ్మ మృతి చెందింది. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఎంపీటీసీ లక్ష్మయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు అందజేశారు. మండల కేంద్రానికి చెందిన సత్యం రెండు కాళ్లకు ఇన్‌ఫెక్షన్ కావడంతో మంచానికే పరిమితమయ్యాడు. దీంతో బాధితుడిని ఆర్‌కే సంస్థ అధ్యక్షుడు రామకృష్ణ పరామర్శించి రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అంజి, శ్రీకాంత్, మీసేవ కమ్మర్, శ్రీను, మహేష్, శివశంకర్, జమాల్‌పాషా, మహేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓట్లు వేయండి



చారకొండ: అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ఎస్‌కే బాలేమియా, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి కోరారు. మండలంలోని జూపల్లిలో మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గం గోకారం, అప్పారెడ్డిపల్లి, జేపల్లి, ఎర్రవల్లి, చంద్రాయన్‌పల్లి, జూపల్లి గ్రామాల బీఆర్‌ఎస్ ముఖ్య నాయకుల సమావేశానికి వారు హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అన్ని సర్వేలు బీఆర్‌ఎస్‌కు అనుకూలంగా ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. అనంతరం ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. మండల అధ్యక్షుడు రవీందర్, బాలస్వామి, జగపతి, తిరుపతయ్య, భగవాన్ గౌడ్, శ్రీరాములు, భిక్షపతి, ప్రశాంత్, బిక్కన్, నిరంజన్, రామస్వామి పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం

కోడేరు: మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు మారినా బోర్డుపై పేరు మారలేదు. ఇన్‌చార్జ్ ఎంపీఓ శ్రావణ్‌కుమార్ ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా విధులు నిర్వహించగా ఆయన స్థానంలో నూతనంగా బాలచందర్‌సృజన్ విధుల్లో చేరారు. దాదాపు నెల రోజులు కావస్తున్నా బోర్డుపై పేరు మారకపోవడంతో ఎంపీడీఓ పేరు తెలియక అక్కడికి వచ్చిన వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి బోర్డుపై పేరు రాసేలా చూడాలని కోరుతున్నారు.




అధ్వానంగా డొంకదారులు



వెంకటేశ్వర్లబావిలో పంట పొలాలకు వెళ్లే డొంకదారి

అమ్రాబాద్: వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు డొంకదారులు సక్రమంగా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డొంకదారులు ఎగుడు దిగుడుగా, రాళ్లు, చెట్లు నిండి ఉండటంతో పాటు కొన్ని పొలాలకు వెళ్లేందుకు వీలు లేని పరిస్థితి ఉంది. మండలంలోని తిర్మలాపూర్(బీకే), గ్రామ పడమర వైపు పొలాలకు వెళ్లేందుకు దారిలేక అవస్థలు పడుతున్నారు. జంగంరెడ్డిపల్లిలో తూర్పు డొంక, నేరళ్ల వాగు, కల్ములోనిపల్లి లో డొంకలు ఇరుకుగా ఉండటంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. కుమ్మరోనిపల్లిలో పొలాలకు వెళ్లేందుకు పెద్దవాగుపై నిర్మించిన కల్వర్టు పూర్తిగా ధ్వంసమయ్యింది. వెంకటేశ్వర్లబావిలో పొలాలకు వెళ్లే అధ్వానంగా తయారైంది. వర్షాకాలంలో దారి లేక రైతులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఎమిరెడ్డిపల్లిలో ఇదే దుస్థితి నెలకొంది. దీంతో పక్కరైతుల చేన్లలో నుంచి వెళ్లక తప్పడం లేదు. కుమ్మరోనిపల్లి నుంచి మాధవానిపల్లి వైపు ఉన్న డొంకదారి గుంతలమయంగా మారింది. ఫలితంగా రైతులు వ్యవసాయ పొలాలకు ఎరువులు తరలించేందుకు, పొలాల నుంచి పండించిన ధాన్యం, పశుగ్రాసం తెచ్చుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి ఎద్దులబండ్లు బోల్తా పడి గాయాలైన ఘటనలు ఉన్నాయి. పై పొలాల రైతులు కింది పొలాల వారి చేన్ల వెంట వెళ్తున్నప్పుడు కొందరు పాతకక్షల కారణంగా ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి కనీసం జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పనులతో అయినా డొంకదారులు బాగు చేయించి రైతుల ఇబ్బందులు తొలగించాలని ఆయా గ్రామాల రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నాం



పొలాలకు వెళ్లే డొంకదారులు అధ్వానంగా ఉన్నాయి. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. ఎద్దుల బండ్లు కూడా వెళ్లలేని దుస్థితి నెలకొంది. పూర్తిగా గుంతలమయంగా మారాయి. వర్షాకాలంలో పొలాలకు వెళ్లలేకపోతున్నాం. అధికారులు స్పందించి డొంకదారులను బాగు చేయించాలి.

– పెరుమయ్య, కల్ములోనిపల్లి

మరమ్మతు చేపడుతాం

డొంకదారులకు మరమ్మతులు చేపడుతాం. ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేపడుతాం. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. –రామ్మోహన్, ఎంపీడీఓ, అమ్రాబాద్